ప్రజాశక్తి
శనివారం 13 డిసెంబర్ 2025



21న పల్స్ పోలియో కార్యక్రమం

ప్రజాశక్తి -నెల్లూరు: ఈ నెల 21 నుంచి 23వ తేది వరకు పోలియో వ్యాధి నిర్మూలనకు జిల్లాలోని 0-5 సంవత్సరముల పిల్లలందరికి పోలియో చుక్కలు వేయుటకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు తెలియజేశారు. శుక్రవారం కలెక్టరేటు లోని శంకరన్ హాలు నందు జాయింట్ కలెక్టర్ వారి అధ్యక్షతన పల్స్ పోలియో కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశము నిర్వహించారు. తొలుత పల్స్ పోలియో కార్యక్రమం బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క శాఖ వారి వంతు సంపూర్ణ సహకారాలు అందించాలని సూచించారు.కార్యక్రమంలో డి ఎల్ ఏ టి ఓ డాక్టర్ షేక్ . ఖాదర్ వలి, డి ఐ ఓ డాక్టర్ ఏ ఉమామహేశ్వరి, ఎస్ఇవిద్యుత్ శాఖ రాఘవేంద్ర, మెప్మా పి డి వి లీలారాణి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి వెంకటేశ్వర్లు

కదం తొక్కిన అంగన్‌వాడీలు

కలెక్టరేట్ ఎదుట బైటాయించిన అంగన్‌వాడీలు

..-వేతనాలు పెంపుదల చేయాలి
..-హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీలకు వేతనాలు పెంపుదల చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని,సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విఆర్‌సి సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు అంగన్‌వాడీలు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై బైటాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎల్.వి. శేషమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ గౌరవాధ్యక్షురాలు ఎస్‌కె రెహానాబేగం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ వేతన సమస్యల పరిష్కారం కోసం 42 రోజుల పాటు అంగన్‌వాడీలు సమ్మె బాటపట్టారన్నారు. చర్చలకు ఆహ్వానించిన ప్రభుత్వ ప్రతినిధులు 2024 జూలై నుంచి వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలకు పరిష్కారం చూపిస్తామని రాతపూర్వక హామీ ఇచ్చిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని, గ్రాట్యూటీ అందజేస్తామని ఎన్నికల ప్రణాళికలో పేర్కొందన్నారు. అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం అయినా చేసిన హామీలను అమలు చేయకుండా విస్మరించడం దారుణమన్నారు. అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి. ప్రసాద్, గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇదే సమయంలో అంగన్‌వాడీలు సమ్మె చేశారని, శిబిరం వద్దనే క్రిస్మస్, బోగి, సంక్రాంతి, పండుగలు చేసుకొని ప్రభుత్వానికి తమ నిరసన తెలిపామని, ప్రభుత్వం నుంచి సరైన సమయంలో స్పందన రాకపోవడంతో ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం నడిచిన బాటలోనే పయని స్తుందని, అంగన్‌వాడీల సమస్యలకు పరిష్కారం చూపకపోతే తగిన గుణపాఠం చెప్పితీరుతారని హెచ్చరించారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి వై.సుజాతమ్మ మాట్లాడుతూ రకరకాల యాప్‌ల నిర్వహణ, పనిచేయని ఫోన్లు వంటి పనిభా రంతో పిల్లలకు ప్రీ స్కూల్ నిర్వహించ లేకపోతున్నామన్నారు. ప్రభుత్వం తక్షణమే పనిచేసే ఫోన్లు, 5జి సామర్థ్యం కలిగిన, స్టోరేజీ ఎక్కువగా ఉండే ఫోన్లను అంగన్‌వాడీలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 164 సూపర్‌వైజర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌లు అంగన్‌వాడీలకు కల్పించాలన్నారు. అంగన్‌వాడీలకు పనిభారం తగ్గే విధంగా అన్ని యాప్‌లను కలిపి ఒకే యాప్‌గా రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిఐటియు రవాణా రంగం నాయకుడు రాజా మాట్లాడుతూ గత సమ్మె కాలంలో అంగన్‌వాడీలతో కుదుర్చుకున్న ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్‌ఒను కలిసిన అంగన్‌వాడీల నాయకులు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగవాడీ యూనియన్ కోశాధికారి మల్లెమ్మ, నాయకులు కామాక్షమ్మ, సంపూర్ణమ్మ, పి.రాధ, ప్రమీల, లక్ష్మీకాంతం, సుగుణమ్మ, మస్తానమ్మ, మార్తమ్మ, పుష్పలత, లతారెడ్డి, ఇందిరావతి, ఎస్‌కె పద్మా, రహంతున్నీసా, సుభాషిణి, పావని, హెల్పర్ రజని, నాగభూషణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ లకు వేతనాలు పెంచాలి
మహా ధర్నా
డిసెంబర్ 12
అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్
CITU
ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, నాయకులు

ఉరేసుకొని దంపతులు ఆత్మహత్య

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఏ కష్టం వచ్చిందో తెలియదు గానీ భార్యభర్తలు ఇద్దరు ఒకే చీరకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన అత్యంత విషాదకరమైన ఘటన ఇది. ఈ ఘోరం తోటపల్లిగూడూరు మండలం, వరకవిపూడి పంచాయతీలో శుక్రవారం చోటుచేసుకొంది. పోలీసుల సమాచారం మేరకు.. వరకవిపూడి గ్రామంలో భార్యాభర్తలైన ఈదురు నరేష్ (34),ఈదురు ప్రమీలమ్మ (28) ఒకే చీరకు ఇద్దరూ ఉరివేసుకొని ఆత్మహత్యకు పా ల్పడ్డారు. ఆత్మహత్య చేసుకొన్న ప్రమీలమ్మ గర్భిణి కా వడం విచారకరం. మనుబోలు మండలం, కాగితాలపూ డి గ్రామానికి చెందిన ప్రమీలమ్మకు సంవత్సరం క్రితం వరకవిపూడి గ్రామానికి చెందిన నరేష్ తో వివాహమైంది.ప్రమీలమ్మ గర్భిణి కావడంతో ఈ నెల 10వ తేదీ వరకు పుట్టింట్లో ఉంది. గర్భవతి కావడంతో పో షకాహారం కోసం అంగన్వాడీ కేంద్రంలో పేరు ఎన్రోల్మెంట్ చేసుకునేందు కోసం ఈ నెల 11వ తేదీ భార్యాభార్తలిద్దరూ వరకవిపూడికి వచ్చారు. సాయంత్రం 4 గంటల వ రకు ఇరుగు పొరుగుతో సరదాగా గడిపిన వీరు రాత్రి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం గమనార్హం. భార్యా భర్తలు ఒకే చీరకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సమాచారం భార్యాభర్తల మృతదేహాలను పోస్టుమార్టం కోసం నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యా ప్తు చేస్తున్నారు.

కార్పొరేషన్ చైర్మన్‌కు సత్కారం

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గం ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆరిఫ్ మేస్త్రి షాపు వద్దకి వచ్చిన షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తార్‌ని పట్టణంలో ముస్లిములు కలిసి శుక్రవారం సత్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షైక్ ఆరిఫ్, రహమతుల్లా, రూబీ, సలాం, గౌస్ బాషా, ఖాదర్, నసీర్, ఖుదూస్, మస్తాన్ వలి, మా బాషా, తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

కరపత్రాలు, పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

డిసెంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, ఇంధన సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి రూపొందించిన కరపత్రాలు పోస్టర్లను అధికారికంగా ఆవిష్కరించారు.కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ కె. రాఘవేంద్రం, జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ బాల చంద్ర, శ్రీధర్, బెనర్జీ, భాను నాయక్, లక్ష్మీ నారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అవసరానికి మించి వినియోగాన్ని తగ్గించడం, సాంకేతికపరమైన ఉత్తమ పద్ధతుల ద్వారా ఇంధన సామర్థ్యాన్ని పెంచడం వంటి అంశాలు ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టాల్సిన అవసరాన్ని అధికారులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇంధన పొదుపు చర్యలు పర్యావరణ పరిరక్షణకు, వనరుల సుస్థిర వినియోగానికి తోడ్పడతాయన్నారు. అదనంగా, ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, సామాజిక సంస్థలు ఇంధన సంరక్షణ చర్యల్లో చురుకైన పాత్ర పోషించాలని, ప్రస్తుత తరానికి మాత్రమే కాక భవిష్యత్తు తరాలకు కూడా శుభ్రమైన, స్థిరమైన వాతావరణాన్ని అందిం చేందుకు ఇది అత్యంత అవసరమని అధికారులు పిలుపునిచ్చారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

జిల్లాలో 'ఫేస్‌వాష్' కార్యక్రమం

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లా వ్యాప్తంగా రాత్రిపూట ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమాన్ని ఎస్‌పి డాక్టరు. అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్.పి. (అడ్మిన్) సూచనలతో పోలీసులు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణ లక్ష్యంగా, ట్రావెల్స్ బస్సులు, లారీలు, వ్యాన్లు వంటి వాహనాలను ఆపి, డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడగించి మళ్లీ ప్రయాణం కొనసాగించ ప్రయత్నం పోలీసు సిబ్బంది నిర్వహించారు. రాత్రివేళ డ్రైవర్లలో నిద్ర మత్తు, అవగాహన లోపం వల్ల జరిగే ప్రమాదాలను తగ్గించడం, భద్రతా అవగాహన పెంచడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. టోల్ ప్లాజాలు, ప్రధాన జంక్షన్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద పోలీసులు వాహనదారులను ఆపి ఫేస్ వాష్ చేయించారు. డ్రైవింగ్ సమయంలో నిద్రగా అనిపిస్తే వాహనాన్ని పక్కన పెట్టి విశ్రాంతి తీసుకోవడం అవసరం.వేగంలోనే ప్రయాణించడం ద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చని పోలీసు అధికారులు పేర్కొన్నారు. దేశంలో 70 శాతం రోడ్డు ప్రమాదాలు అతివేగం వల్లే జరుగుతు న్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ఘోర ప్రమాదాలకు దారితీస్తుంది కాబట్టి డ్రంకెన్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. డ్రైవర్లు మద్యం సేవించకుండా, కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకుని, నిర్దిష్ట వేగంతో గమ్యానికి చేరాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం కోసం డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

టిఆర్ఆర్‌లో అంతర్జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శక్తి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా గృహ విద్యుత్ పరికరాలు, వాహనాలు, తదితర పర్యావరణానికి హాని కలిగించే వాటిని వినియోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీహరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు శక్తి సంరక్షణ పద్ధతులను వివరించారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి మాట్లాడుతూ టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐదువేల రకాలు మొక్కలు ఉన్నాయని, వాటి ద్వారా చుట్టుపక్కల గృహాల నుంచి వెల్లడయ్యే కార్బన్ ఉద్గారాల నియంత్రణ సాధ్యమవుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ పి రాజగోపాల్, అధ్యాపకులు డాక్టర్ కె.సుజాత, వి వి కృష్ణ శర్మ, బి కమల్ బాబు, డాక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాను విద్య, వైద్య రంగాల్లో ముందు నిలిచే విధంగా ఆయా శాఖలు సమన్వయంతో పనిచేసి, వికసిత భారత్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనకు కృషి చేయాలని 20 సూత్రాల పథకం చైర్మన్ లంకా దినకర్ సంబంధిత అధికారులను కోరారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో 20 పాయింట్ ప్రోగ్రాం అమలులో భాగంగా విద్య,వైద్య అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ హిమాన్షు శుక్లా, శాసన మండలి సభ్యులు బీదా రవిచంద్ర, నుడా చైర్మన్ కోటం రెడ్డి శ్రీనివాసుల రెడ్డి లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించిన అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరి-2025 మాసంలో తొలి సమీక్షా సమావేశం నిర్వహించామన్నారు. రెండవ సమీక్షా సమావేశంలో విద్య, వైద్యం పై సమీక్షిస్తున్నట్లు తెలిపారు. డొక్కా మాణిక్యమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం, తల్లితండ్రులు- ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించుట ద్వారా పిల్లల పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకునే వెసులుబాటు కల్పించామన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కందుకూరు: మండల న్యాయ సేవ అధికార సంఘం చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎం శోభ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం జరిగింది.అంతర్జాతీయ యూనివర్సిటీ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు కందుకూరు ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్‌లో మండల న్యాయ సేవా అధికార సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాదులు పండిత్ సంపత్ కుమార్,న్యాయవాది ముప్పవరపు కిషోర్ పాల్గొని మాట్లాడారు. అంతర్జాతీయ యూనివర్సిటీ హెల్త్ కవరేజ్ డే ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా అవసరమైన ఆరోగ్య సేవలను పొందగలిగేలా బలమైన, స్థితిస్థాపకమైన ఆరోగ్య వ్యవస్థలను నిర్మించాలని ఈరోజును అంతర్జాతీయంగా ఏర్పాటు చేశారు. ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణికి ధన్యవాదాలు తెలిపారు.



డిసిసిబి చైర్మన్‌ను కలిసిన "సన్నారెడ్డి"

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రాథమిక వ్యవసాయ సహకార పర పతి సంఘం (పిఏసీఎస్) చైర్మన్ సన్నారెడ్డి సురే ష్‌రెడ్డి శుక్రవారం నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (ఎన్డీ సీసీబీ) చై ర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని మర్యా ద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సొసైటీ అభివృద్ధి గురించి చర్చించారు. ఎస్.ఏ.ఓ లోన్స్, ఎస్.ఎల్. ఎఫ్, దీర్ఘకా లిక (ఎల్.టీ), స్వల్ప కాలిక (ఎస్. టీ), గోల్డ్ రుణాలు తదితరాల గురించి ధనంజయ రెడ్డి, సురేష్ రెడ్డిల మధ్య చర్చలు జరిగినట్లు తెలిసింది. గ్రా మీణ రైతులకు వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్త నాలు సరఫరా చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి చేస్తున్న కృషి గురించి సురేష్ రెడ్డి డిసీసీబి చైర్మన్ ధనంజయ రెడ్డికి వివరించారు.

నోటీసులు దగ్ధం చేస్తున్న దృశ్యం

బలవంతపు పన్ను వసూళ్లు తగదు

-నోటీసులు దగ్ధం చేసిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు: నగరపాలక సంస్థ పరిధిలో బలవంతపు పన్ను వసూళ్లలో భాగంగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ కార్పొరేషన్ అధికారులు ఇచ్చిన కోర్టు నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజలతో కలిసి సిపిఎం నాయకులు నోటీసులు తగలబెట్టారు. నగర నియోజకవర్గం 15 డివిజన్ తుమ్మల కట్ట సంఘంలో పర్యటించి నోటీసులు పొందిన ప్రజలను కలిసి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్ బీ లు మాట్లాడారు. నగరపాలక సంస్థ పరిధిలో ఇంటి పన్నులు కొళాయి పన్నులు బలవంతంగా వసూలు చేయడానికి మొదటి విడతలో భాగంగా 5500 మందికి కోర్ట్ నోటీసులు ఇచ్చారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రాంతాలలో ఈ నోటీసులు అందజేశాన్నారు. ప్రజలకు సురక్షితమైన నీరు అందించకుండా ప్రజలకు నోటీసులు ఇచ్చే హక్కు ఎక్కడదని ప్రశ్నించారు. అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని ఉన్న చందంలా పెన్నా నది ఒడ్డుని నగరం ఉన్నా తాగేందుకు గుక్కెడు నీళ్లు అందించే దిక్కు లేదన్నారు. కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు, మంత్రి ప్రజల మీద బలవంతంగా వసూళ్లు చేసి కోట్ల రూపాయలు ఖజానా ఎలా నింపుకోవాలనే ఆలోచనతో ఉన్నారే తప్ప ప్రజల బాగోగులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. తక్షణమే కోర్టు నోటీసులు ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో సిపిఎం పార్టీగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎన్ వి సుబ్బమ్మ, కె.వి రమణారెడ్డి, స్థానిక నాయకులు రెహనుమా, ప్రభాకర్, వసంతమ్మ పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి శుక్రవారమూ నిర్వహించే పోలీసు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల సూచించారు. సిబ్బంది సంక్షేమంలో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను తనకు నిర్భయంగా తెలియజేసుకోవచ్చని, సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవియన్స్ డే) కార్యక్రమంలో ఆమె పాల్గొని సిబ్బంది సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.ముఖ్యంగా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వారి సమస్యలను (ట్రాన్స్ఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు) ఆమె దృష్టికి తీసుకొచ్చారు. సిబ్బంది సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎస్‌పి తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు.

అయ్యప్ప గుడి ఫ్లైఓవర్ మూసివేత

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో తూర్పు పడమర ప్రాంతాలను అనుసంధానం చేసే ప్రధానమైన అయ్యప్ప గుడి ఫ్లైఓవర్ మరమ్మతు పనుల దృష్ట్యా నేటి అర్ధరాత్రి నుంచి మూసివేస్తున్నట్లు కమిషనర్ వై.ఓ నందన్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి వచ్చే ఏడాది జనవరి 10వ తేదీ వరకు మరమ్మతు పనులను చేపట్టి ఫ్లైఓవర్ ను ఆధునికరించనున్నామని కమిషనర్ వివరించారు. బ్రిడ్జిపై ఉన్న 20 జాయింట్లు పూర్తిస్థాయిలో దెబ్బతిని వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న కారణంగా ఇంజనీరింగ్ విభాగం అధికారుల నేతృత్వంలో పూర్తిస్థాయిలో ఆధునికరించ నున్నామని స్పష్టం చేశారు.

అన్నదాత సంక్షేమానికి టీడీపీ పెద్దపీట

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :దేశానికి వెన్నెముక వంటి అన్నదాతల సంక్షేమానికి కూ టమి (టీడీపీ) ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సొసైటీ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరిగొండ చిన బాబి రెడ్డి) పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వరిగొండలో దిత్వా తుపాన్ బాధిత రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేశారు. ఎంఏఓ వివి శిరీష రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ది త్వా తుపాన్ ప్రభావంతో మండలంలో సుమారు నాలు గువేల ఎకరాల నారుమడులు దెబ్బతిన్నాయని తెలిపారు. బాధిత రైతులకు సర్వేపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆ దేశాల మేరకు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల లో విత్తనం రైతులకు అందుబాటులో ఉంచామన్నారు.



మహాదేవపురంలో పశుఆరోగ్యశిబిరం

ప్రజాశక్తి-కందుకూరు

మండలం మహాదేవపురం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం -రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ,రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆర్థిక సహకారంతో శుక్రవారం జరిగింది. ఈ శిబిరాన్ని కందుకూరు ఉప సంచాలకులు డాక్టర్ జి. శ్రీధరరావు ప్రారంభించారు. కార్యక్రమానికి పశు గణాభివృద్ధి ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ మురళి కృష్ణ హాజరై సంస్థ ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో ఉచితంగా గర్భకోశ వ్యాధులు నివారణకు పశు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, లింగ నిర్ధారిత వీర్యాన్ని వాడటం వలన 90 శాతం ఆడ దూడలు పుడతాయని ఒక ఇంజక్షన్ 150 రూపాయలు కావున పశుపోశకులు ఉపయోగించుకోవాలని కందుకూరు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ శ్రీధరరావు తెలియజేసారు. . కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సహాయకులు చరణ్య, ప్రశాంతి, సుహాస్, శ్రీమన్, శోభన్ బాబు, వేణు, రాములు, రఫీ,లోకేష్ పాల్గొన్నారు.

T.Sindhura
K.Rakesh
B.Rani
Ch.Suryanarayana
L.C...na
Sk.Sunayana

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మూడో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-కందుకూరు: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నవంబర్‌లో నిర్వహించిన మూడో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రవికుమార్ శుక్రవారం విడుదల చేశారు.ఈ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో 80 శాతం ఉత్తీర్ణ సాధించినట్లుగా తెలిపారు. బిఏ లో 78శాతం, బీఎస్సీ 86శాతం, బీకాం 76శాతం ఫలితాలు సాధించినట్లుగా తెలిపారు.అదేవిధంగా అన్ని గ్రూపుల్లోను మొదటి రెండు స్థానాలలో నిలిచిన విద్యార్థుల పేర్లు,వారి సాధించిన మార్కుల శాతాలు ఈ విధంగా ఉన్నాయి.ఫలితాలు విడుదల చేసిన కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ కె శ్రీనివాసులు,అసిస్టెంట్ కంట్రోలర్ డాక్టర్ జె. హనుమంతరావు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌ను కలిసిన సభ్యులు

ప్రజాశక్తి-కందుకూరు: ఏరియా ఆసుపత్రికి నూతనంగా నియమింపబడిన సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణిని ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం వ ా ల క ొ ం డ య ్ య ,మువ్వల భూషయ్య ,శిఖా తిరుపాలులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి శుభాభినందనలు తెలిపారు. ఈ నెలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు,స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరుగు అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించామని తెలిపారు.

పేదల స్థలాలను మరొకరికి కేటాయించడం దుర్మార్గం

ప్రజాశక్తి-నెల్లూరు: ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక స్తోమత లేని నిరుపేదల స్థలాలు స్వాధీనం చేసుకొని మరొకరికి కేటాయిస్తామంటూ అధికారులు బెదిరింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గమని సిపిఎం నగర కమిటీ పేర్కొంది. శుక్రవారం స్థానిక 54వ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ సచివాలయం ఎదుట సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కమిటీ నాయకత్వం మాట్లా డుతూ ఖాళీ స్థలాలు కి సొంత యజమానులకే పట్టాలు ఇవ్వాలని, స్థలాలు మరొకరికి కేటాయిస్తే ఒప్పుకునేది లేదని జిల్లా అధికారులకు హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ కాలనీ సిపిఎం చేసిన పోరాట ఫలితంగా గత 14సంవత్సరాల క్రితం భగత్‌సింగ్ కాలనీ ఏర్పడిందన్నారు. ఈ ప్రాంతంలో ఉండే ప్రజలు అందరూ పేదలేనని వాళ్లు కొంత మంది నివాసం ఏర్పాటు చేసుకొని ఉన్నారన్నారు. మరికొందరు ఇళ్లు నిర్మించుకునేందుకు స్తోమత లేక ఖాళీ స్థలాలుగా ఉంచుకున్నారన్నారు. కొంత మంది వారి పిల్లల భవిష్యత్తు కోసం కూడా ఇవి కొనుక్కున్నారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం సర్వే ల పేరుతో అధికారులని పంపించి ఫొటోలు తీయిస్తూ ఇవి మరొకరికి కేటాయిస్తామని చెబుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఖాళీ స్థలాల యజమానులకి రుణాలు మంజూరు చేసి పక్కా ఇళ్ల నిర్మాణానికి సహకరించాల్సింది పోయి ఇటువంటి బెదిరింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుత మంత్రి నారాయ ఈ ప్రాంతంలోని నివాసస్థలాలకు రిజిస్ట్రేషన్ పట్టాలు ఇస్తామని చెప్పి హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం తరువాత ఎందుకు పనికి రాని విధంగా గత ప్రభుత్వం లాగే పొజిషన్ పట్టాలు ఇచ్చి మోసం చేశారన్నారు. ఇక్కడి ప్రజలందరికి రిజిస్ట్రేషన్ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి పన్ను యజమాని పేరుమీద ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అభివృద్ధి పేరుతో వేలాది ఎకరాల పంట పొలాలను రైతుల నుంచి బలవంతంగా తీసుకోని కార్పొరేట్ శక్తులకు అప్పగించి కొన్ని ఏళ్లు గడుస్తున్న ఆ స్థలాల్లో పరిశ్రమలు స్థాపించకపోవడంతో బీడు భూములుగా దర్శన మిస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకొనే ధైర్యం లేక పేదలకు కేటాయించి భూములను స్వాధీనం చేసుకుంటామని జిల్లా అధికారులు నోటీసులు అందజేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. తమ సమస్యకు తహశీల్దార్ సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేశారు. విధి లేని పరిస్థితుల్లో విఆర్‌ఓఒ తిరుమల రాజు ప్రజల వద్దకు చేరుకున్నారు. సచివాలయం ఎదుట ప్రజలు ధర్నా చేస్తున్న సమాచారం తహశీల్దార్‌కు ఫోన్ ద్వారా అందజేశారు. ఆయన సూచనల మేరకు ఎవరి స్థలాలు వారికే ఉంటాయని మరొకరికి కేటాయించమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్ బీ, పి. సూర్య నారాయణ,నగర కమిటీ సభ్యులు షేక్ జాఫర్ అలీ,మూలం ప్రసాద్ ,కె పద్మ,ఫయాజ్,ఎమేలు నాయకులు ఉడతా ప్రసాద్, జయరాం, షేక్ మస్తాన్,సాయి,అల్లా బక్షు,ఖాదర్ ఖాన్,మూలే శీనయ్య, భాగ్యమ్మ ,షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

నైతికంగా వైసిపిదే విజయం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

ఈనెల 18వ తేదీన జరుగు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పై అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో నైతికంగా వైసిపి విజయం సాధించిందని మాజీ మంత్రి పి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక డైకాస్ రోడ్ లోని వైసిపి జిల్లా కార్యాలయంలో వైయస్సార్సీపీకి సంబంధించిన 11 మంది కార్పొరేటర్లతో అనిల్ కుమార్ యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు మాకు 41 మంది కార్పొరేటర్ల బలం ఉందని చెప్పుకుంటూనే ఐదుగురు కార్పొరేటర్లు తిరిగి వారి సొంత గూటికి వస్తే కూటమి నాయకులు వణికిపోతున్నారని, పోలీసులను పంపించి కార్పొరేటర్ వారి కుమారుడిని అరెస్టు చేయించి తిరుపతి తీసుకెళ్లిపోయారన్నారు. నెల్లూరులో శాంతి భద్రతలను పక్కనపెట్టి పోలీసులు కార్పొరేటర్లను టిడిపి నాయకుల ఇళ్లకు డెలివరీ చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ కార్పొరేటర్ల భార్య పిల్లలకు అర్ధరాత్రి పూట ఫోన్లు చేసి బూతులు తిడుతూ గంజాయి కేసులు పెడతామని బెదిరిస్తున్న టిడిపి నాయకులు 8 నెలల మేయర్ పదవి కోసం ఇంతలా దిగజారి పోవడం సిగ్గుచేటు అన్నారు. ఎంత ప్యాకేజీ ఇస్తామన్నా కార్పొరేటర్లు టిడిపిలో ఉండటానికి ఇష్టపడటం లేదని వారికి అక్కడ తగిన గౌరవం లేదని పైగా టిడిపి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను వారు గుర్తించి తిరిగి వెనక్కి వస్తున్నారన్నారు.

కాంగ్రెస్ పార్టీ
కార్యాలయం
మాట్లాడుతున్న మాజీ మంత్రి అనిల్‌కుమార్

జైల్లో వైసిపి నేతలను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న వైసిపి నాయకులను పలువురు నాయకులు కలిసి పరామర్శించారు. శుక్రవారం ఉదయం పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిని మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ ములాఖత్‌లో కలిశారు. కొద్దిసేపు పలు అంశాలపై మాట్లాడుకున్నట్లు తెలిసింది. ధైర్యంగా ఉండాలని సూచించినట్లు తెలిసింది. మధ్యాహ్నం మాజీ మంత్రి జోగి రమేష్‌ను మాజీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, ములాఖత్ అయ్యారు.

డే కేర్ కేన్సర్ సెంటర్స్ పరిస్థితి ఏమిటీ..?

- లోక్‌సభలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి : కేంద్ర బడ్జెట్ 2025–26 ప్రాకార కేంద్ర ప్రభుత్వం దేశంలో డే కేర్ కేన్సర్ సెంటర్‌లను ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు ఏంటో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. శుక్రవారం లోక్ సభ లో ఈ మేరకు పలు ప్రశ్నలు వేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందా అని ఆరా తీశారు. కేన్సర్ రోగులు అధికంగా ఉన్న ఆయా జిల్లాలో డీసీసీసీ ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న / ప్రతిపాదించిన చర్యలు వివరించాలని కోరారు. ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ సమాధానం ఇచ్చారు. 2025–26 కేంద్ర బడ్జెట్ ప్రకటన ప్రకారం, ప్రభుత్వం రాబోయే 3 సంవత్సరాలలో జిల్లా ఆసుపత్రులలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని యోచిస్తోందనీ, వీటిలో 200 కేంద్రాలను 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జాతీయ కార్యక్రమ సమన్వయ కమిటీ ద్వారా తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

రూ.లక్ష కోట్ల విలువైన 110 ప్రాజెక్టులు

- వేమిరెడ్డి ప్రశ్నకు మంత్రి వివరణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : తూర్పు తీరంలో కీలకమైన లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ ను ఓడరేవులు, లోతట్టు జలమార్గాలు, కార్గో హ్యాండ్లింగ్‌కు దాని సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ ఆరా తీశారు. దేశీయ, సముద్ర రవాణాకు సంబంధించిన లాజిస్టికల్ ఖర్చులను తగ్గించడానికి డిజిటల్ లాజిస్టిక్స్ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేయడం, క్రమబద్ధీకరించడంలో ఆంధ్రప్రదేశ్‌కు సహాయం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యల వివరాలు కోరారు. కేంద్ర ప్రభుత్వం సముద్రతీర రాష్ట్ర అభివృద్ధి మండలిని ఏర్పాటు చేసిందని, కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రి అధ్యక్షతన అన్ని తీరప్రాంత రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల ఓడరేవులకు ఇన్‌ఛార్జ్ మంత్రులు, లైన్ మంత్రిత్వ శాఖల మంత్రులు సభ్యులుగా ఉన్నారన్నారు.

సోలార్ ప్లాంట్లకు భూ కేటాయింపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని శ్రీకొలను గ్రామపంచాయతీలో గ్రామ సర్వేనెంబర్ 411లోని 32 ఎకరాల భూమిని మాత్రమే సోలార్ ప్లాంట్లకు కేటాయించినట్లు తహశీల్దారు కె.అనిల్ కుమార్ పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ తేదీ పలు పత్రికలలో 411లోని 311 ఎకరాల స్థలంలో మేత పోరంబోకు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారని, ప్రచురితమైందని, సర్వే నబర్ 411లో పూర్తి విస్తీర్ణం 361 ఎకరాల 12 సెంట్లుగా ఆర్.ఎస్.ఆర్. ప్రకారం చుక్కల భూమిగా నమోదు ఉందని, సదరు భూమిలో 32 ఎకరాల స్థలాన్ని మాత్రమే సోలార్ ప్లాంటుకు కేటాయించినట్లు తెలియజేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మండలం, నువ్వూరుపాడు పంచాయతీ, జంగాలపల్లి ఎస్‌సి కాలనీకి చెందిన దేవరపాటి కొండయ్య వయసు రీత్యా అనారోగ్య కారణంతో ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ సందర్భంగా పాత జంగాలపల్లి గ్రామస్తుడు గడ్డం విజయ భాస్కర్ రెడ్డి గత మూడేళ్లుగా నువ్వూరుపాడు పంచాయతీలో మరణించిన వారికి అంత్యక్రియల నిమిత్తం తమవంతుగా రూ.5వేల తక్షణ సాయాన్ని ఆనవాయితీగా అందజేస్తూ వచ్చారు. విజయ భాస్కర్ రెడ్డి అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన జ్ఞాపకార్థంగా వారి సోదరుడు గడ్డం శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ కొండయ్య కుటుంబ సభ్యులకు రూ.5వేల తక్షణ సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో దేవరపాటి మాల్యాద్రి, కటారి రమణయ్య, కంచి శ్రీరాములురెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి 'శ్రీ చైతన్య' విద్యార్థులు

ప్రజాశక్తి-కావలి : పల్నాడు జిల్లా వినుకొండలో ఇటీవల జరిగిన ఎస్.జి.ఎఫ్. అండర్–17 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని అథ్లెటిక్స్ బాలికల విభాగంలో టి.అశ్విని హేమర్త్రోలో గోల్డ్ మెడల్ సాధించి లక్నోలో జరగబోయే జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. బాలుర విభాగంలో కె.లోకేష్ హేమర్త్రోలో తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన సభలో విద్యార్థినీ విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీకర్ల వెంకయ్య, కళాశాల డైరెక్టర్స్ పి వీఎస్ ప్రసాద్, ఎం.కొండయ్య, వి.మల్లికార్జున రావు, కళాశాల కన్వీనర్ నందనవనం మధుసూధన రావు కళాశాల ప్రిన్సిపాల్ టి.వి.లుకోథర్, కళాశాల ఎఒ స్టాలిన్ పాల్గొని, విద్యార్థులను ఘనంగా సత్కరించారు. అలాగే వీరికి ప్రభుత్వ పాఠశాల స్థాయి నుండి మెళకువలు నేర్పి, వారి ఆశలకు జీవం పోసిన ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె.జీవన్ కుమార్‌కు వారిని కళాశాల స్థాయిలో ప్రోత్సహించి వారి విజయానికి కృషి చేసిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లుకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేసింది.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : ముసునూరు ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ జి.సుజాత అధ్యక్షతన, కావలిలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో గుడ్ టచ్ (మంచి స్పర్శ) బ్యాడ్ టచ్ (చెడు స్పర్శ) అలాగే బాల్య వివాహాలు, దుష్ఫలితాలపై, దంత సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి కావలి ఉమెన్ ఫోర్స్ అధ్యక్షులు, సామాజిక సేవాతత్పరులు చాకలకొండ శారద, గౌరవ అధ్యక్షులు, షేక్.బాషా, మీకోసం సేవా సంస్థ అధ్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్, రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవిఎన్ ప్రసాద్ రావు, టైమ్ టు హెల్ప్ ఎన్.రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోని సాదా బైనమా ద్వారా కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించడానికి కాల పరిమితిని 31 - 12 - 2027 వరకు పొడిగించడం జరిగిందని సోమవారం తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులను గ్రామ సచివాలయం ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న రైతులు 90రోజుల్లో వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : సర్కిల్ పరిధిలోని వాహనదారులు వారి వాహనాలపై ఉన్న పెండింగ్ ఈ–చలానాలను శనివారం జరిగే లోక్ అదాలత్ వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. జెఎంఎఫ్‌సి ఉదయగిరిలో నిర్వహిస్తున్న నేషనల్ మెగా లోక్ అదాలత్ ద్వారా సెటిల్‌లో పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రిష్ణంపల్లి పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని క్రిష్ణంపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ–2 తోట శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ఎస్ఎస్‌సి మోడల్ పేపర్ బుక్స్‌ను ఎంఇఒతో పంపిణీ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నాయకత్వం, ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని ఎస్ఐ సైదులు, పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలసి, పక్కా సమాచారంతో అనుమసముద్రం గ్రామ శివారు ప్రాంతంలోని మైదానంలో, పేకాట ఆడుతున్న ఆరుగురిని, మారు వేషాలతో వెళ్లి పేకాట స్థావరాలపై మారు వేషాలతో, వారిపై రైడ్ చేసి పట్టుకున్నారు. వారు పేకాట ఆడుతున్న సమయంలో వారి దగ్గర నుంచి రూ.10,600 డబ్బులు సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎఎస్ఐలు విక్రమ్, భాస్కర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మధు, పోలీస్ కానిస్టేబుల్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లపరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కోవూరు : మాజీ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కోవూరు మాజీ సర్పంచ్ కుట్ల ఉమా శుక్రవారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థిరమైన సామాజిక సేవకు ప్రతీకగా నిలిచేలా ఆమె స్థానికంగా గుర్తించిన 50మంది పేద, దారిద్ర్య కుటుంబాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కుట్ల ఉమా "ప్రసన్నకుమార్ రెడ్డి నాయకత్వం ప్రజలకు ఎప్పుడూ దగ్గరగా ఉంటున్నారన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఉపయోగపడే కార్యక్రమం నిర్వహించడం తనకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమం అనంతరం మహిళలు కుట్ల ఉమాను శాలువా కప్పి సన్మానం చేశారు. ప్రాంత ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

నీటిపన్ను రద్దు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ మురికివాడల అభివృద్ధి పథకంలో (ఎన్ఎస్‌డిపి) ద్వారా నిరుపేదలకు ఉచిత మంచినీటి కొళాయి కనెక్షన్లు కేటాయించిందని, వాటికి కార్పొరేషన్ నీటి పన్ను విధించి, తక్షణమే చెల్లించాలంటూ నోటీసులు అందజేయడం దారుణమని, ఈ ఆలోచన విరమించు కోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం 29వ డివిజన్ వి.మాలకొండారెడ్డి నగర్, మహాత్మా గాంధీ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్, వెంకటరెడ్డినగర్, డాక్టర్ రామచంద్రారెడ్డి నగర్‌లలో నివసించే ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వై.ఓ.నందన్‌కు అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్ఎస్‌డిపి పథకం ద్వారా పేదలకు ఇచ్చిన కొళాయి కనెక్షన్లకు ఇప్పటికిప్పుడే వేలాది రూపాయలు నీటి పన్ను చెల్లించాల్సిందేనని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ద్వారా నోటీసులిప్పించడం సరి కాదన్నారు. ఇప్పటికిప్పుడు వేలాది రూపాయలు నీటి పన్ను చెల్లించగలిగే స్థితిలో లేని రోజువారీ కూలీపనులు చేసుకుని బతికే కుటుంబాలకు నీటి పన్నుల భారాన్ని రద్దు చేయాలని కోరారు. ఇదే విషయాన్ని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ జిల్లా జడ్జి పరిశీలించి పేదలకు న్యాయం చేయాలని డిసెంబరు 13వ తేదీన జరిగే లోక్ అదాలత్ సందర్భంగా విజ్ఞప్తి చేస్తామన్నారు. సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు కె.పెంచలనరసయ్య మాట్లాడుతూ పేదవాడల్లో నీటి పన్నుల రద్దు కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఎస్‌డి రఫీఅహ్మద్ మాట్లాడుతూ పేదవారికి అందరికీ నీటి పన్ను రద్దు చేసేంత వరకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం 29వ డివిజన్ శాఖ కార్యదర్శి దేవతాటి.రాజ, రూరల్ కమిటీ సభ్యులు ఎస్ మాలకొండయ్య, కండే కోటేశ్వరరావు, సిపిఎం శాఖ కార్యదర్శి షేక్ జావీద్, డివైఎఫ్ఐ నాయకులు అఖిల్, చంటి, నరేష్, సందాని, ఆవాజ్ నాయకులు నజీర్ భాయ్, మీరాకుమార్, హుస్సేన్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులు

సచివాలయం ఎదుట ఆందోళన..

17వ డివిజన్ పరిధిలోని, శ్రామికనగర్, వెలగ చెట్టు సంగం, మధుర నగర్, ఆకుతోట, యూకో నగర్, వడ్డీపాలెం, తదితర ఏరియాలల్లో కార్పొరేషన్ కొళాయిలకు పన్ను వసూలు చేయాలని అధికారులు లీగల్ నోటీసులు పంపించడంపై ప్రజలు వ్యతిరేకిస్తూ స్థానిక సచివాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ సిపిఎం కార్యదర్శి ఎస్‌కె. నజీర్ మాట్లాడారు. ప్రజా సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరుతూ సచివాలయ అడ్మిన్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.ప్రసాద్, కె.మోషయ్య, మల్లికార్జున, భవాని, సిహెచ్. దుర్గ, కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ టీచర్‌కు కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి-బిట్రగుంట

టీచర్‌ను అభినందిస్తున్న కలెక్టర్

డిసెంబర్ 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు చండీఘర్‌లో జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొన్న బోగోలు మండలం చెన్నారాయునిపాలెం భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు ఎ వి సుధాకర్‌ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రత్యేకంగా అభినందించారు. సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విజన్ ఆఫ్ వికసిత్ భారత్ అనే అంశంపై మాట్లాడడం జరిగిందని, అతి తక్కువ ఖర్చుతో, పనికిరాని వస్తువులతో అద్భుతంగా తయారుచేసిన నమూనాలను అక్కడికి విచ్చేసిన విద్యార్థులకు, సందర్శకులకు వివరించి అభినందనలు పొందామన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హర్యానా మంత్రి కిషన్ కుమార్ బేడీ, సిఎస్ఐఆర్ డైరెక్టర్, ఐఐటీఎం డైరెక్టర్, ప్రముఖ శాస్త్రవేత్తలు చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన సైన్స్ మ్యూజియం విశేషాలు తెలుసుకొని ప్రోత్సహించారు. భవిష్యత్తులో పాఠశాల విద్యార్థులను కూడా ఇలాంటి ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు తీసుకుని వెళ్లే విధంగా ప్రాజెక్టుల రూపొందిస్తామని తెలిపారు. సైన్స్ ఫెస్టివల్‌లో విజయవంతంగా పాల్గొని పాఠశాలకు విచ్చేసిన సుధాకర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు సన్మానించి అభినందనలు తెలిపారు.

శ్మశాన వాటిక వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న రజకులు

శ్మశాన వాటిక వద్ద రజకుల ఆందోళన

- మా శ్మశానం మాక్కావాలి.. - ప్లాంట్ ఆలోచన విరమించుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని రెండోవార్డు వెంకటరావుపల్లి వద్ద శ్మశాన వాటిక సుమారు 70యేళ్ల క్రితం ప్రభుత్వం ఆ గ్రామంలో నాలుగు కులాలకు రజక, ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన వారికి శ్మశాన వాటిక కోసం ఈ స్థలాన్ని కేటాయించారు. గురువారం శ్మశాన వాటిక స్థలంలో మురుగునీటి శుద్ధి ప్లాంటు నిర్మాణానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలపై శుక్రవారం స్థానిక రజకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక రజకులు మాట్లాడుతూ సుమారు 70యేళ్ల క్రితం ప్రభుత్వం తమ గ్రామంలోని నాలుగు కులాలకు రజక, ఎస్‌సిలకు, ఎస్‌టిలకు చెందిన వ్యక్తులకు శ్మశాన వాటిక కోసం ఈ స్థలాన్ని కేటాయించారని అప్పటినుండి తమ ఇళ్లలో ఎవరైనా మరణిస్తే వారిని ఇక్కడే ఖననం చేస్తూ వచ్చామన్నారు. అయితే ఇటీవల మున్సిపల్ అధికారులు అత్యుత్సాహంతో శ్మశాన వాటికలో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించేందుకు శ్మశానవాటిక స్థలంలో పనులు ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే తమ గ్రామంలోని నాలుగు కులాలకు చెందిన వ్యక్తులు మరణిస్తే ఎక్కడ పూడ్చాలని రజకులు ఆరోపిస్తున్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో కావాల్సినంత ప్రభుత్వ భూమి ఉన్న ఉద్దేశపూర్వకంగా మున్సిపల్ అధికారులు తమ శ్మశాన వాటికలో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తున్నారని ఆరోపించారు. కావున వెంటనే స్థానిక ఎంఎల్ఎ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణాన్ని ఆపి తమకు న్యాయం చేయాలని, గ్రామంలోని నాలుగు కులాలకు చెందిన గ్రామస్తులు వేడుకుంటున్నారు. కార్యక్రమంలో వారికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులగుంట అంకయ్య, గ్రామానికి చెందిన కరేటి విజయ్, అంకి పుల్లయ్య, పాతపాటి ప్రసాద్, పాతపాటి అంకయ్య, వేటూరు అంకయ్య, జలదంకి బాల సుబ్రహ్మణ్యం, నాగమణి, కొండమ్మ ప్రమీల, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

నేడు జాతీయ మెగా లోక్ అదాలత్

ప్రజాశక్తి-కావలి : డిసెంబరు 13న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులకు లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి తెలిపారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్‌లో ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాతీయ లోక్ అదాలత్‌లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కోసం ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలియజేశారు.

టిడిపి సీనియర్ నేత మృతి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ మాసాయిపేట గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు మన్యం పెద్ద వెంకయ్య ఆకస్మిక మరణం టిడిపికి బడుగు బలహీన వర్గాల వారికి తీరనిలోటని టిడిపి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. అనంతరం ఆయన వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పెద్దసంఖ్యలో నియోజకవర్గ టిడిపి నాయకులు ఆయన అభిమానులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

పనిభారం తగ్గించాలని యుటిఎఫ్ నిరసన

నిరసన
UTF
కావలిలో..

ప్రజాశక్తి-కావలి : సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ కావలి ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం కావలి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఐ.హెచ్ ఎల్ ప్రసాద్, బి.మాధవ రావు, యుటిఎఫ్ కావలి మండల ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్, పూర్వపు రాష్ట్ర కౌన్సిలర్ వి.మాధవలు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని ఉద్ఘాటించారు. పార్లమెంట్‌లో ఆర్‌టిఇ యాక్ట్‌ను సవరణ చేసే విధంగా తీసుకోవాల్సిన చర్యల ఆవశ్యకతను వివరించారు. పదవ తరగతి 100 రోజుల ప్రణాళికలో పబ్లిక్ హాలిడేస్, పండుగ దినాలను మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కరించకపోతే 18న కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కావలి ఆర్‌డిఒ సన్నీ వంశీకృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కావలి, కొండాపురం, జలదంకి, బోగోలు, కలిగిరి, తదితర మండలాల నుండి అధికసంఖ్యలో యు.టియఫ్ ప్రధాన బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో మైనారిటీ విద్యాసంస్థ ఉపాధ్యాయ నియామకంపై సుప్రీంకోర్టులో వేసిన పిటీషన్‌కు సుప్రీంకోర్టు ఉపాధ్యాయ అర్హత పరీక్ష పాసై ఉంటేనే నియామకాలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా రివ్యూ పిటిషన్ వేయడంతో ఉపాధ్యాయులు మనోవేదనకు గురై ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తమపై దయ చూపి వెంటనే రివ్యూ పిటిషన్ వేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్ర మంలో గౌరవాధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా అధ్యక్షులు ఎస్.మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి షేక్.ఖాదర్ భాషా, శివప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో..
UTF

ప్రజాశక్తి-అనంతసాగరం : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించాలని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం యుటిఎఫ్ అనంతసాగరం మండల మహాసభ ఎస్‌సి కాలనీ స్కూల్‌లో నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్ విచ్చేశారు. టెట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి కమిషను వెంటనే నియమించాలని డిఎ బకాయిలను చెల్లించాలన్నారు. అనంతరం నూతన యుటిఎఫ్ అనంతసాగరం మండల కమిటీ ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షులుగా వడ్డీబోయిన వెంకటేశ్వర్లు రెడ్డి, మండల అధ్యక్షులుగా ఎస్.తిరుపతయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె.సాదిక్, కోశాధికారిగా నాయబ్‌భాషాలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వేము పెంచలయ్య, యుటిఎఫ్ మాజీ నాయకులు ఎన్.నరసింహులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు వలిహమ్మద్, ఖజారసూల్, ఆర్.కృష్ణయ్య, కె.మహేష్, శ్రీనివాసులు, బి.ఆనంద రావు, నాయబ్ జానీ, రహంతుల్లా, అల్తాఫ్, భగత్మ, ఉపాధ్యాయులున్నారు.

కలప అక్రమ తరలింపు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 518లో గత 15 రోజులుగా రూ.10 లక్షల విలువైన కలపను అక్రమంగా తరలిస్తున్నారని వైసిపి రాష్ట్ర ఐటీ వింగ్ జాయింట్ సెక్రటరీ ముడియాల మురళీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన వేప, తుమ్మ, గొట్టిక, చిల్ల వంటి విలువైన కలపను అధికార పార్టీ నాయకులు అక్రమంగా తరలిస్తున్నా.. ఫారెస్ట్ ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విరువురు గ్రామ వైసిపి నాయకులు గోను శ్రీకాంత్ రెడ్డి, ముడియాల పకీర్‌రెడ్డి, బత్తుల వెంకటరమణ, గోను నితీష్‌కుమార్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కలప అక్రమ తరలింపును అడ్డుకుంటున్న వైసిపి నాయకులు

ఆదర్శప్రాయుడు 'నల్లపరెడ్డి'

- గొల్లపల్లి విజయ్ కుమార్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ప్రతిఒక్కరికి ఆదర్శప్రాయుడని రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ పేర్కొన్నారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మండలంలో పలు సేవా కార్యక్రమాలను వైసిపి నేతలు నిర్వహించారు. ఇందుకూరుపేట మండలంలోని డివిఎస్ఆర్ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఇందుకూరుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులను పరామర్శించి వారికి పండ్లు అందజేశారు. తరువాత సాయిబాబా ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ యాదవ్, బట్టేపాటి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. జన్మదినం సేవా కార్యక్రమాలతో జరపడం ప్రశంసనీయ మన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలున్నారు.

శాంతకుమారికి అభినందనలు

ప్రజాశక్తి-వింజమూరు

కూటమి ప్రభుత్వంలో మేకపాటి శాంత కుమారికి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా పదవి వరించడంతో మాజీ ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సతీమణి ఆమె 2024 ఎన్నికల్లో కోటి మీ ప్రభుత్వం అధికారం కోసం పని చేసినందు వల్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకుడు నారా లోకేష్ ఆశీస్సులతో ఆమెను జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమించారు. పార్టీలో పని చేసిన వారికి పదవులు వస్తాయని దానికి నిదర్శనంగా శాంతి కుమారి అని పేర్కొన్నారు. ఓపిక సహనం ఓర్పుతో పార్టీ విధి విధానాలతో పనిచేసే వారికి అధిష్టానం గుర్తిస్తుందని మేకపాటి శాంతి కుమారుని కాకర్ల సురేష్ హర్షణ వ్యక్తం చేశారు. ఇలాగే పార్టీలో కష్టపడిన వారికి కూడా మంచి పదవులు లభిస్తాయని ఎంఎల్ఎ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎపిఎన్‌జిఒ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కావలి : కావలి ఎంపిడిఒ ఆఫీసు ప్రాంగణంలో శుక్రవారం ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఎస్.శివ కుమార్‌ను ప్రెసిడెంట్‌గా అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఎస్.శివకుమార్ ఉద్యోగులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఉద్యోగుల సమస్యలపై ఎలాంటి పోరాటాలకైనా వెనకాడబోనని తెలియజేశారు. నూతన కార్యవర్గ సభ్యుల వివరాలు తెలియజేశారు. ప్రెసిడెంట్ – ఎస్ శివకుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ – డాక్టర్ పి. ప్రతిమ, వైస్ ప్రెసిడెంట్ ఉమెన్ – సిహెచ్. శ్రీదేవి, ఎంపిడిఒ, వైస్ ప్రెసిడెంట్ (1)–మీ వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ (2)–జె వీరయ్య, వైస్ ప్రెసిడెంట్ (3)–కె. రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ (4)–ఓ .సుజల్ కుమార్, సెక్రటరీ – డివి నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ –బి .ఉషారాణి, జాయింట్ సెక్రెటరీ ఉమెన్ – వై ప్రశాంతి, జాయింట్ సెక్రటరీ (1)–ఎ.వేణు కుమార్, జాయింట్ సెక్రెటరీ(2)– ఎన్ బసవ మోహన్, జాయింట్ సెక్రెటరీ(3)–ఎన్. పల్లవి, జాయింట్ సెక్రెటరీ(4)–బి. రూబెన్, జాయింట్ సెక్రెటరీ(5)–కె భాస్కర్, జాయింట్ సెక్రెటరీ (6)–డి.అరుణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ(7)–జి .సుధా, పై కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు పెద్దఎత్తున హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

'డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు'

ప్రజాశక్తి-కావలి : మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రముఖ మానసిక వైద్యురాలు డాక్టర్ టి.రమ్య కోరారు. శుక్రవారం జూనియర్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పాతఊరులోని శ్రీలక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్‌లో మెడికల్ విద్యార్థులకు మాదకద్రవ్య వ్యతిరేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా డాక్టర్ రమ్య, కావలి 1వ పట్టణ ఎస్ఐ జమాల్ అహ్మద్, న్యాయవాది బెజవాడ అభిసాగర్, కావలి రెడ్‌క్రాస్ పాలక మండలి సభ్యులు జనిగర్ల మనోహర్, బెజవాడ ప్రసన్న కుమార్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్లు గాదిరెడ్డి హరనాథ్, పి.సాయికుమార్ విద్యార్థులకు మాదకద్రవ్య వినియోగ కారణంగా ఆరోగ్య దుష్ఫలితాలను వివరించారు. కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ కె.మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సందేహాలకు వక్తలు వివరణ ఇచ్చారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-బిట్రగుంట : ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్పెషల్ క్యాంపులో భాగంగా కొండబిట్రగుంట గ్రామంలో గవర్నమెంట్ హోమియో డిస్పెన్సరీ బుచ్చిరెడ్డిపాలెం వారి సౌజన్యంతో కావలి రెడ్‌క్రాస్ వారి సహాయ సహకారాలతో మెడికల్ క్యాంప్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్ కుమార్, రెడ్‌క్రాస్ వారి మెడికల్ సిబ్బంది, గ్రామస్తులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

In The Court Of The Principal
Senior Civil Judge : Nellore
I.P.No. 89 / 2025

Shaik Rasheed - Petitoner

Vs

1. Mali Velaram
2. Siraz Ahmad
3. Hari
4. Nageswar Rao
5. Hussan
6. Sasi
7. Pathan Khader Basha
8. Sunil
9. Navaz
10. Jeelani
11. Najeeb
12. Aadil Syed
13. Rafi
14. Usman
15. Abid
16. Mansoor
17. Sheru
18. Pathan Ayub Pasha
19. Shanthamma
20. Rani Kumar
21. M/s. Jeethunavakar Jewellry,
Rep. by Prop **Jithendra @ Jittu,** Bangalore.
22. M/s. Pooja Jewellery, Rep.by Prop **Raju @ Khivajsen**
23. M/s. Thnishka Jewellrs, Maharstra,
Rep. by Prop. **Umesh Sagar,**
24. M/s. Mandya Jewellery,
Rep. by Prop. **Avinash,** Karnataka.
25. Sagar Mandoth
26. Sd. Akbar
27. Shaik Salma - Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన షేక్. రషీద్ దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో ఐ.పి.నెం.89/2025 ను పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు **I.P.** పిటిషన్‌లో ఎవ్వరికైనా ఏలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల **తే30-4-2026ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా యావన్మందికి తెలియజేయడమైనది.

S.Murali Krishna, B.Tech., L.L.B.,
G.Siva, M.B.A., M.S.W., L.L.B.,
G.Sardar, B.Com., L.L.B.,
G.Nagarjuna, B.A., L.L.B.,
Petitioner for Advocates, Nellore.
Cell: **62812 83584**

IN THE COURT OF THE VII ADITIONAL DISTRICT JUDGE : SPSR NELLORE DISTRICT : AT GUDUR.
O.S.NO. 168/2014

Shaik Khaja Rahamthlla @ Rahamthulla - Plaintiff

Vs

Chitluri Venkateswarlu and 50 others - Defendants

Notice

To

R21. Sarvepalli Surya Teja, S/o **Srinivasa Rao,** Flat No. 3-B, Akshaya Gardens Apartment, 2nd Street, Sri Krishna Devaraya Nagar, Vanamthopu, Kondayapalem, Nellore.
R22. Kanuboina Masthanamma, W/o **Kotaiah,** D.No. 24-1-504, Mulapet, Nellore. R.24. Syed Afzal Ahamed, S/o Mazhar Ahamed, R/o Moghal Street, Rapur Post and Mandal, SPSR Nellore District.
R25. Damanaboina Chin Masthanaiah, S/o Narasimhulu, D.No.3/40, Susarla Street, Kaluvoy post and Mandal, SPSR Nellore District.
R30. Bogadaboina China Masthanaiah, S/o Narasimhulu, D.No. 24-1-298, Besthapalem, Mulapet, Nellore.
R32. Pallemreddy Hari Prasad Reddy, S/o late Venku Reddy, R/o 27-2-1773, Lakshmi Nagar, Balaji Nagar, Nellore City.
R37. Pulapathuru Sri Ramulu, S/o **Balaramaiah,** R/o D.No. 26-3-826, Sneha Nagar, Kondayapalem, Nellore City.
R38. Vaddi Mallikarjune, S/o **Papaiah,** R/o Pangili Village, Rapur Mandal, SPSR Nellore District.
R40. Pedapalem Madhu, S/o **Manikyam,** R/o D.No.19-1-378, near Mahalakshmi Temple, Kotamitta, Nellore City.
R41. Patnam Krishnaveni, W/o **Venkata Suresh,** D.No. 7-1-164, Wood House Pet, Stonehousepet, Nellore city.
R42. Moghal Nasrin, W/o **Mogal Zaffrulla,** Vemulachedu Village, Saidapuram Mandal, SPSR Nellore District.
R43. Valluru Uma Maheswari, W/o **Subba Rao,** R/o Tirupathi Naidu Palli Village, Chejerla Mandal, SPSR Nellore district.
R46. Bala Babu Reddy, S/o **Somireddy,** R/o Kondadibba, Mulapet, Nellore city.
R47. Guntha Kondala Rao, S/o **Venkteswara Rao,** R/o D.No. 8-10-1/3, Banargie pet, near Satyanarayana pet, near paschimgodavari District.
R49. Potla Yasodamma, S/o **Dasaradha Ramaiah,** D.No. 25-2/2154, Jangalavari Street, Thummalagunta, Kondayapalem Gate Centre, Nellore City.
R.50. Narapasetty Kalpana, W/o **Dinesh,** Flat No. 202, Pavani Residency, Vedayapalem, Nellore City.

పై నెంబర్ కేసులో వాది మీ మీద పైవారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమితం **తే.26-12-2025 దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

యం. రమేష్ బాబు, బి.ఎస్సి , బి.యల్.,
వాదితరపు న్యాయవాది, నెల్లూరు.

CHANGE OF NAME

I, JALADANKI LAVAYNA KUMARI (Old Name) Wife of JALADANKI ALLURAIAH SWAMY resident of D.No.11-32-128, Brundavanam Colony, KAVALI Town, SPSR Nellore District. A.P. hereby declare that I have changed my Name as

JALADANKI LAVANYA KUMARI
(New Name)
Henceforth, I will be known as
JALADANKI LAVANYA KUMARI

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM II ADDI- CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.P. No. 663 OF 2024

Between:-
Pamalla Appaswamy **... Petitioner**
AND
Udyagiri Manohar and Others. **... Respondents**

To,
1.Udyagiri Manohar,S/o. Malyadri, Occ:Owner cum Rider of Pulsar bike bearing No.39 SX 6112,R/o.H.No. 2-12,Singarapaleem Village, Thimma reddypalem Post,Lingasamudram Mandal,Nellur District, A.P. **...R1**

.**NOTICE**

Please take notice that the above O P is filed against you and others for grant of compensation and the above case is posted for your appearance on **22-1-2026** at **10:30** a.m. in person or by an Advocate, failing which the case will be decided on merits in your absence.

// BY ORDER OF THE COURT //

MR. G.SAI BABU,
T.MANJULA
Advocates
Flat No.410,Ram Mohan Towers,Huda Complex,Kothapet,Hyderabad.